# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 03.08.2022
హైదరాబాదు

**శ్రీయుత కె చంద్రశేఖర్‌రావు గారు**
గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు

ముఖ్యమంత్రిగారికి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాసిన లేఖను ప్రచురణార్థం/ప్రసారార్థం పంపిస్తున్నాము.

**విషయం: వరంగల్ జిల్లాలో పేదల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయుట గురించి.**

**ఆర్యా!**

వరంగల్ జిల్లాలో గత రెండు మాసాల నుండి వేలాదిమంది పేదలు ఇంటిస్థలాల కోసం పోరాటం చేస్తున్నారు. జక్కలొద్ది గ్రామంలోని సీలింగ్, మిగులు, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని అక్కడే నివాసం ఉంటున్నారు.

జక్కలొద్ది గ్రామంలో సర్వే నెంబర్ 102 నుండి 154 వరకు మొత్తం 296 ఎకరాల విస్తీర్ణం గల సీలింగ్ భూమి ఉంది. ఇందులో 246 ఎకరాలు కబ్జాకు గురైందని, కేవలం 50 ఎకరాలు మాత్రమే మిగిలిందని ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. కబ్జాకు గురికాగా మిగిలిన భూమిలో వేలాది మంది ఇల్లులేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు.

ఈ రకమైన భూములు కబ్జాకు గురైతే వెంటనే అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పటి నుండి ఆందోళన జరుగుతున్నది. అప్పట్లో అసెంబ్లీలో చర్చ జరిగి పెద్ద దుమారం లేచింది. అప్పటి స్థానిక ఎంఎల్ఏలు, కార్పొరేటర్లు, టిఆర్ఎస్ నాయకులు కూడా చాలా మంది ఈ ఆందోళన చేసినవారిలో ఉన్నారు. అయినప్పటికీ నేటికీ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కావడాన్ని ఆపకపోవడం శోచనీయం.

పెద్దపెద్ద భూబకాసురులు వందలాది ఎకరాల భూములు కబ్జా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కానీ ఇండ్లు, ఇళ్ళస్థలాలు లేని పేదలు కేవలం 60 గజాల్లో గుడిసెలు వేసుకుంటే మాత్రం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పేదలపై నిర్బంధం కొనసాగుతున్నది. ఈ ఉద్యమంలో పాల్గొంటున్న సుమారు 500 మంది పేదలపైన కేసులు పెట్టారు. పదుల సంఖ్యల్లో సిపిఐ(ఎం) కార్యకర్తలపైన అక్రమ కేసులు బనాయించారు.

కావున తమరు తక్షణమే జోక్యం చేసుకుని, వరంగల్ జిల్లాలో పేదల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను ఇండ్ల స్థలాల కోసం కేటాయించి, క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వం 2005 సంవత్సరంలో రాజీవ్ గృహకల్ప పేరుతో నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నందున తక్షణమే వీటిని పేదలకు కేటాయించాలి. పేదలపై నిర్బంధాన్ని నిలిపివేసి, అక్రమ కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో

**(తమ్మినేని వీరభద్రం)**
రాష్ట్ర కార్యదర్శి